www.samasamajam.in

# సమ సమాజం

తెలుగు దిన పత్రిక

తెలంగాణ | సోమ వారం, 25 జూలై 2022 | ఎడిటర్: గోనుకొండ పృధ్విరాజు | సంపుటి - 07, సంచిక-111 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# మింగలేక.. కక్కలేక

## నేను పార్టీ మారడం చారిత్రాత్మక అవసరం

### అంతా తూచ్..... ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యను : రాజగోపాల్‌రెడ్డి

సోనియా, రాహుల్ ఈడి కేసులను ఎదుర్కుంటుంటే మీరు అమిత్‌షాతో మీటింగ్ ఏమిటీ అన్నప్రశ్నకు సమాధానం చెప్పలేక మీడియాకు నమస్కరించి నిష్క్రమించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

## రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కంటే తన కార్యకర్తలే బలం, బలహీనత



- ధర్మాన్ని కాపాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు, అవినీతి పాలనను అంతమొందించేందుకు అవసరమైనప్పుడు యుద్ధం ప్రకటిస్తానంటూ కేసీఆర్‌పై ఫైర్
- ఎవ్వరిపై నిందలు వేయటంలేదు అంటూనే టి.పిసిసి రేవంత్‌పై అక్కస్సు వెళ్ళగక్కిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి
- కాంగ్రెస్ బలహీనపడింది, టీఆర్ఎస్‌ను ఓడించే సత్తా బీజేపికే ఉందన్న కోమటిరెడ్డి

హైదరాబాద్, జూలై 24 (సమ సమాజం): రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా అంశంపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పలురకాల కథనాలు వచ్చిన నేపధ్యంలో క్లారిటీ ఇచ్చేందుకు తన నివాసంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా, పార్టీ మార్పుపై క్లారిటీ ఇచ్చినట్లే ఇచ్చి మరోమారు ప్రజలను సంగ్ధిగ్ధంలో పడేశారు. పార్టీ మారడం చారిత్రాత్మక అవసరం అని, నా ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు కోరుకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, అప్పటివరకు కేసీఆర్ ట్రాప్‌లో పడేది

2

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో మునుగోడు నాయకుల గురించి వివాదాస్పద వాఖ్యలు చేశారు. ఉప ఎన్నికలలో కేసీఆర్ అవినీతి సొమ్ముతో "మునుగోడు నియోజకవర్గ నాయకులను కొనుక్కుంటడు" అని మునుగోడు నాయకులను కించపరిచే విధంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాక్యలు చేశారు. ఈ వాక్యలే ప్రస్తుతం కోమటిరెడ్డి రాజకీయ జీవితానికి ఎసరుపెట్టే విధంగా తన మాటలు దుమారాన్ని రేపుతున్నాయి. మునుగోడు నియోజకవర్గ నాయకులు అవినీతిపరులు అనే విధంగా కలరింగ్ ఇస్తూ మాట్లాడటంతో.. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఉన్న ఆ కాస్త పేరును పోగొట్టుకునే విధంగా దిగజారుడు వాక్యలు చేస్తున్నాడని తన పార్టీకి చెందిన నాయకులతోపాటు ఇతరా పార్టీ నాయకులతో విమర్శల పాలౌతున్నాడు.

కేసీఆర్‌ను ఓడించడమే నా లక్ష్యం అంటున్న కోమటిరెడ్డి.. మునుగోడు ప్రజల అవిశ్వాసంతో కోమటిరెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా అనివార్యమైతే.. ఉప ఎన్నికలో కేసీఆర్‌ను టార్గెట్ చేస్తూ మాట్లాడటం వల్ల హుజురాబాద్ ఉపఎన్నికల ఫలితాలను పునరావృతం చేయొచ్చని, హుజురాబాద్ ఎన్నికల ప్రచారంలో ఈటల కేసీఆర్‌ను విమర్శించినట్లు, తాను కూడా కేసీఆర్‌ను టార్గెట్ చేస్తూ మాట్లాడటం విశేషం.

### డొంకతిరుగు మాటలు దేనికి !

కాంగ్రెస్ పార్టీ తరఫున మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజా క్షేత్రంలో కొట్లాడు. లేదా అధికార పార్టీతో సఖ్యతగా మెలిగి నియోజకవర్గానికి అభివృద్ధి నిధులు తెచ్చి పని చేయించు. ఈ రెండు చేయకుండా ఎవరిని ఉద్ధరించాలని నాలుగేండ్ల కాలంగా మునుగోడు అభివృద్ధికి అడ్డుకాలేస్తున్నావు. రాజకీయాలలోకి వచ్చేది ప్రజలకు సేవ చేయడానికి అనే విషయాన్ని మరిచి ఆదిపత్యం కోసం వెంపర్లాడటానికి కాదు కదా ! మీకు, కేసీఆర్, రేవంత్‌లకు మధ్య రాజకీయ విబేధాలు ఉండొచ్చుగాక.. దీనికి మునుగోడు నియోజకవర్గ ప్రజలు బలిపశువులుగా మారాలా?. అధికార పార్టీ నిధులు ఇవ్వడంలేదు అంటే దానికి బాధ్యత ఎమ్మెల్యేనే వహించాలి. ప్రజలు బాధ్యులు కారు కదా !. పరిష్కారం రాజీనామానే అని మీకు అనిపిస్తే రాజీనామా చెయ్యి. ప్రజలు రాజీనామా చెయ్యాలని చెప్పవచ్చు, చెప్పకపోవచ్చు. ఇది మీరు గ్రహించాలి. ఉపఎన్నికల పుణ్యమా అని నిధులు రాకపోతే, సంక్షేమ పథకాలు అందకపోతే మరోమారు మీకే పట్టం కడుతారు కదా!. బై ఎలక్షన్స్‌కు వెళ్ళడానికి భయం ఎందుకు? ఎందుకీ ఈ డొంక తిరుగుడు మాటలు. మీకు ఎలాంటి స్వార్థం లేనప్పుడు మునుగోడు ప్రజల సంక్షేమమే మీ అంతిమ లక్ష్యం అయినప్పుడు మీ రాజీనామా అనివార్యం.

## కేసీఆర్ దృష్టి సారించారు



ముఖ్యమంత్రి కేసీఆర్‌కూ, భారతీయ జనతా పార్టీకీ మధ్య నడుస్తున్న వ్యూహప్రతివ్యూహాలు ఆసక్తికరంగా ఉండబోతున్నాయి. ఉన్నట్టుండి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించి, ఆయనను వ్యక్తిగతం గా దుర్భాషలాడుతున్న కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలన్న పట్టుదల తో బీజేపీ అగ్ర నాయకత్వం ఉండగా, వచ్చే ఏడాది జరిగే ఎన్నికలలో విజయం సాధించ డానికి అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టి సారించారు. గత ఎన్నికల్లో చంద్రబాబు బూచిని చూపించి సునాయాసంగా విజయాన్ని అందుకున్న కేసీఆర్, ఈ పర్యాయం ప్రధాని మోదీ బూచిని చూపించాలని తలపోశారు. రాజకీయాలలో కేసీఆర్ కంటే రెండు ఆకులు ఎక్కువే చదివిన నరేంద్ర మోదీ, కేసీఆర్ పన్నిన వలలో చిక్కుకోకుండా తప్పించుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల సందర్భంగా ప్రధాని మోదీ తనపై దాడి చేస్తారని, దాన్ని అవకాశంగా మలచుకోవాలని కేసీఆర్ భావించారు. 'అనుకున్నదొక్కటి అయిందొక్కటి బోల్తా పడ్డావులే బుల్ బుల్ పిట్టా' అని సినిమాలో పాట ఉన్నట్టుగా, హైదరాబాద్ సభలో కేసీఆర్ పేరును ఎక్కడా కూడా ప్రధాని మోదీ ప్రస్తావించకపోవడంతో కేసీఆర్ పాచిక పారలేదు. దీంతో కేంద్ర ప్రభుత్వ వలకు చిక్కకుండా వచ్చే ఏడాది జరగవలసిన ఎన్నికలను ఎప్పుడు? ఎలా? జరిపించుకోవాలి అన్న అంశంపై కేసీఆర్ దృష్టి సారించారు. ముందస్తు ఎన్నికలకు వెళితే కేంద్ర ఎన్నికల సంఘం సహకరించకపోవచ్చునని, అసెంబ్లీని రద్దు చేస్తే రాష్ట్రపతి పాలన విధించవచ్చునని ముఖ్యమంత్రి కేసీఆర్ కలత చెందుతున్నారు. అలా అని షెడ్యూల్ ప్రకారం ఎన్నికలకు వెళితే అప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం అడ్డుపుల్ల వేయవచ్చునని కేసీఆర్ ఆందోళనతో ఉన్నారు. 2018లో శాసనసభ ఎన్నికల ఫలితాలు డిసెంబరు 8న వెలువడ్డాయి. ఆ తర్వాత శాసనసభ నెల తర్వాత ఏర్పడింది. ఆ తర్వాత మూడు నెలలకే లోక్‌సభకు సాధారణ ఎన్నికలు జరిగాయి. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలకు వెళ్లాలనుకుంటే కేంద్ర ఎన్నికల కమిషన్ సహకరించకుండా సాధారణ ఎన్నికలతో కలిపి నిర్వహిస్తే పరిస్థితి ఏమిటి? అని న్యాయ నిపుణులతో కేసీఆర్ మంతనాలు జరుపుతున్నారు. ఈ అంశమే ఇప్పుడు కేసీఆర్‌ను కలవరపెడుతోంది. సాధారణ ఎన్నికలతో కలిపి అసెంబ్లీ ఎన్నికలు జరిపితే పరిస్థితి బీజేపీకి అనుకూలంగా ఉంటుందని కేసీఆర్ భావిస్తున్నారు. గత ఎన్నికల్లో అసెంబ్లీ ఫలితాలు, లోక్‌సభ ఫలితాలు భిన్నంగా ఉన్న విషయం విదితమే. ఈ కారణంగా ముందస్తు ఎన్నికలకు వెళదామా? అంటే కేంద్రం ఎంతవరకు సహకరిస్తుందో తెలియదు. ముందుగా అనుకున్న దాని ప్రకారం వచ్చే ఏడాది మార్చిలో అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు జరిపించాలని కేసీఆర్ భావించారు. అలా అనుకుని అసెంబ్లీని రద్దు చేస్తే రాష్ట్రపతి పాలన విధించే అవకాశం లేకపోలేదని న్యాయ నిపుణులు సైతం కేసీఆర్‌ను హెచ్చరించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఏం చేయాలన్న విషయమై సుప్రీంకోర్టుకు చెందిన న్యాయ కోవిదులతో కేసీఆర్ చర్చలు జరుపుతున్నారు. తన పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి చందంగా ఉందని కేసీఆర్ గ్రహించినట్టు చెబుతున్నారు. ఈ కారణంగానే ఇటీవల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసీఆర్ సహనం కోల్పోయి ప్రధాని మోదీని వ్యక్తిగతంగా దూషించారు. ప్రధాని కూడా ఈ అంశాన్ని మనసుకు తీసుకున్నారు. ఈ మధ్య కాలంలో తనను కలిసిన తెలుగు ప్రముఖులను తెలంగాణలో పరిస్థితుల గురించి ప్రధాని వాకబు చేస్తున్నారు. తెలంగాణలో అధికారంలోకి రావాలంటే మా పార్టీ ఏం చేయాలో చెప్పండని కోరుతున్నారు. అదే సమయంలో ఇతర పార్టీలకు చెందిన నాయకులను చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి కేంద్రీకరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉదంతం ఇందులో భాగమే. రాష్ట్రంలో బీజేపీ బలం పెరుగుతున్నప్పటికీ అధికారంలోకి రావడానికి ఆ బలం సరిపోదు అని వివిధ సర్వేలలో వెల్లడవుతోంది. ఖమ్మం, నల్లగొండ వంటి జిల్లాల్లో పార్టీ సంస్థాగతంగా బలహీనంగా ఉన్న విషయం విదితమే. ఈ కారణంగానే రాజగోపాల్ రెడ్డిని పార్టీలో చేర్చుకొని ఉప ఎన్నిక జరిపించి అక్కడ గెలవడం ద్వారా ప్రజాభిప్రాయం బీజేపీకే అనుకూలంగా ఉందని చాటి చెప్పాలన్నది కమలనాథుల లక్ష్యం. నిజంగా రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసి బీజేపీ తరఫున పోటీ చేసి గెలిస్తే మాత్రం నష్టపోయేది టీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్ కూడా. ఒక్క మాటలో చెప్పాలంటే మునుగోడు స్థానానికి ఉప ఎన్నిక జరిగితే మూడు ప్రధాన పార్టీలకూ అది జీవన్మరణ సమస్య అవుతుంది. మునుగోడులో కాషాయ జెండా ఎగిరితే మాత్రం కమలదళం బలం పెరిగిపోతుంది. పార్టీలో చేరికలు ఊపందుకుంటాయి. ఈ పరిణామం సహజంగానే కేసీఆర్‌కు రుచించదు. ఈ కారణంగానే కాంగ్రెస్ పార్టీలో కూడా చేరికలు ఉండేలా ఆయన పరోక్షంగా సహకరిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే సొంతంగానే మెజారిటీ సమకూర్చుకోవాలి. మెజారిటీకి ఏ మాత్రం సీట్లు తగ్గినా టీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు సహకరించవు. ఆ పరిస్థితి వస్తే బీజేపీకి వ్యతిరేకంగా ఈ మూడు పార్టీలూ చేతులు కలుపుతాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో కాంగ్రెస్ బలహీనపడితే నష్టం ఆ పార్టీకి మాత్రమే కాదు.. టీఆర్ఎస్‌కు కూడా. మూడు పార్టీల మధ్య పోటీ ఉంటుందని ప్రజలు కూడా భావిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండటంతో పాటు రాష్ట్రంలో ఊపు మీదున్నందున బీజేపీ బలహీనపడే అవకాశాలు తక్కువ. రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో పాటు ధనబలం పుష్కలంగా ఉన్నందున టీఆర్ఎస్ బలహీనపడిపోదు. సమస్య అంతా కాంగ్రెస్ పార్టీకే. రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ అయ్యాక తెలంగాణలో ఆ పార్టీకి ఊపు వచ్చింది. అదే సమయంలో కాంగ్రెస్‌లో అంతర్గత పోరు కూడా మొదలైంది. రాజగోపాల్ రెడ్డి వంటి మరికొంత మంది పార్టీని వదిలి వెళితే కాంగ్రెస్ పార్టీ మూడవ స్థానానికి దిగజారిపోతుందన్న ఆందోళనను ఆ పార్టీ కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్‌కు తామే ప్రత్యామ్నాయం అన్న భరోసాను రేవంత్ రెడ్డి ప్రజలకు కల్పించలేకపోతే ఎన్నికల్లో విజయ తీరాలకు చేరడం కష్టం. ఈ విషయం గుర్తించిన బీజేపీ అగ్రనాయకత్వం స్వయంగా రంగంలోకి దిగింది. నిన్నగాక మొన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని, ఇప్పుడు రాజగోపాల్ రెడ్డిని పార్టీలో చేర్చుకుంటున్నారు. చేరికలు పెరిగే కొద్దీ కేసీఆర్‌కు బీజేపీనే ప్రత్యామ్నాయం అన్న అభిప్రాయం ప్రజల్లో బలపడుతుంది. అదే సమయంలో అవసరమైతే టీఆర్ఎస్%--%కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల అనంతరం చేతులు కలుపుతాయని కమలనాథులు అంచనా వేస్తున్నారు. మొత్తంమీద సొంతంగా మెజారిటీ సమకూర్చుకోవడానికి బీజేపీ ప్రయత్నిస్తుండగా బీజేపీకి ఆ అవకాశం ఇవ్వకుండా ఎన్నికలు ఎప్పుడు జరిపించాలన్న విషయమై కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల మధ్య కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని ఎలా కాపాడుకుంటుందో చూడాలి. ప్రశాంత్ కిశోర్ అంచనాల ప్రకారం తెలంగాణలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ బలంగా ఉంది. అంతేకాదు, ఆ పార్టీ ఇటీవల నిర్వహిస్తున్న కార్యక్రమాలకు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఊపు మీద ఉందనుకున్నప్పుడల్లా పొంగు చల్లార్చడానికి అసంతృప్తవాదులు ఆ పార్టీలో ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఈ బెడదను ఎదుర్కొంటూ టీఆర్ఎస్%--%బీజేపీలను దాటి ముందుకు వెళ్లడానికి రేవంత్ రెడ్డి ఏం చేయబోతున్నారన్న దానిపై ఆ పార్టీ పరిస్థితి ఆధారపడి ఉంటుంది. కాంగ్రెస్ పెరిగినా ఫర్వాలేదు, బీజేపీ మాత్రం మరింత బలపడకూడదన్న అభిప్రాయంతో ఉన్న కేసీఆర్ అందుకోసం ఎటువంటి వ్యూహాలు రచిస్తారో వేచి చూద్దాం! కేసీఆర్ మాటల మాంత్రికుడు. అదే ఆయన బలం. ఆ బలంతోనే ముఖ్యమంత్రి కూడా అయ్యారు. అయితే ఇప్పుడు ఆ మాటలే ఆయన బలహీనత అయ్యాయి. ఈ బలహీనత ఆయనను మరింతగా పతనం వైపు నడిపిస్తుందా? అనేది కాలమే నిర్ణయిస్తుంది.

## తెలంగాణా భవన్‌లో ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న మంత్రి జగదీష్ రెడ్డి

- మోడీ పనుల ప్రధాని కాదు...పన్నుల ప్రధాని
- తల్లి పాలపై మినహా అన్నింటిమీద జీయస్‌టినే
- రాజగోపాల్ ది నిలకడ లేని మనస్థత్వం
- వ్యాపారాలు,కాంట్రాక్టులతో ఆయన బిజీ
- కళ్యాణాలక్ష్మి చెక్‌లు పంపిణీ చేసే టైం ఆయనకు లేదు
- అందుకే మంత్రిగా స్వయంగా రంగంలోకి దిగి పంపిణీ
- అబద్దాలు ఆడడంలో కోమటిరెడ్డి రాజగోపాల్ నోరు పెద్దది




హైదరాబాద్, జూలై 24 (సమ సమాజం): మంత్రి కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గిఫ్టే స్మైల్ కింద మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 50,000 రూపాయల విలువ చేసే రిమోట్ వీల్ చైర్ ను నియోజకవర్గ పరిధిలోని నాంపల్లి మండలం గట్లమల్లెపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు మల్లిరెడ్డి అచ్యుత్ రెడ్డికి రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అందజేశారు.

**టిఆర్‌యస్‌లో మునుగోడు నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి జగదీష్ రెడ్డి**

ప్రధాని మోడీ పనుల ప్రధాని కాదని పన్నుల ప్రధాని అని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఎద్దేవాచేశారు. తల్లి పాల పై మినహా అన్నింటి మీద పన్నులు వెయ్యడమే ఇందుకు నిదర్శనమన్నారు.మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యుడిది నిలకడ లేని మనస్తత్వం అని ఆయన తేలిగ్గా కొట్టి పారేశారు.ఆదివారం సాయంత్రం తెలంగాణా భవన్ లో మునుగోడు నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు టి ఆర్ యస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి మంత్రి జగదీష్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం నియోజకవర్గ టి ఆర్ యస్ పార్టీ ఇంచార్జ్ కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి

2



రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలి

మునుగోడు పట్టణ కేంద్రంలో వెలసిన ప్లెక్సీ

## సంపాదకీయం

# సాయం కోసం అన్నదాతల ఎదురుచూపు

గత మూడేళ్లుగా పెద్దవాగు, ప్రాణహిత నది పరివాహాక ప్రాంతాల్లో వేలాది ఎకరాల పంట ముంపునకు గురై రైతులు నష్టపోయారు. నాడు నివేదికలతో పేరుతో హడావుడి చేసిన అధికార యంత్రాంగం పరిహారం మాత్రం అందించలేక పోయింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంపై ఎటూ తేల్చక పోవటంతో రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మరీముఖ్యంగా గతేడాది ఇదే తరహాలో ప్రాణహిత బ్యాక్ వాటర్ కారణంగా కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూరు మండలాల్లో పంటలు దెబ్బతినగా, పెద్దవాగు పరివాహక ప్రాంతంలోని దహెగాం, పెంచికల్‌పేట మండలాల్లో కూడా పంటలు ముంపు గురై రైతులు నష్టపోయారు. కేవలం విత్తన సహాయం అందించి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. అప్పట్లో ప్రభుత్వం సహాయంపై రైతాంగం తీవ్ర ఒత్తిడి తేవటంతో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ ద్వారా కందులు, పెసర్ల వంటి విత్తనాలను రైతులకు ఉచితంగా అందించారు. అయితే ఈ దఫా ఆ విత్తనాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని అంచనా వేస్తున్నారు. వరద నష్టంపై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తూతూ మంత్రంగా సమీక్ష నిర్వహించి నష్టంపై ప్రాథమిక అంచనాలను తీసుకున్నారు. గతవారం రోజుల నుంచి కురిసిన భారీవర్షాలు.. వరదల కారణంగా జిల్లాలో పెద్దఎత్తున పంటలకు నష్టం వాటిల్లింది. ఈ నష్టం కారణంగా దాదాపు 10 వేల మంది అన్నదాతలు కొలుకోలేని పరిస్థితికి చేరుకున్నారు. వ్యవసాయాధికారులు యుద్ధ ప్రాతిపాదికన రూపొందించిన ప్రాథమిక పంటలనష్టం అంచనాలను సర్కారుకు నివేదించారు. వేల ఎకరాల్లో పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, కందులులతో పాటు తదితర పంటలకు నష్టం వాటిల్లినట్లు నిర్ధారించారు. జిల్లాలో అత్యధికంగా భైంసా డివిజన్‌లో పత్తిపంట నష్టపోయింది. అలాగే కడెం ప్రాజెక్టు కారణంగా వరితో పాటు మొక్కజొన్న, పసుపు పంటలు గల్లంతయ్యాయి. పంటలు కొట్టుకుపోవడమే కాకుండా పంట చేనులో పెద్దఎత్తున ఇసుకమేటలు వేయడంతో రైతులు మళ్లీ సాగుపనులు ఎప్పుడు మొదలవుతాయోనన్న ఆందోళనకు గురవుతున్నారు. 2 చెరువులకు వరదల కారణగా గండ్లు పడడమే కాకుండా కట్టలు కొట్టుకుపోవడం, వివిధ నష్టాలకు గురయ్యాయి. గతంలో అధికారులు రూపొందించిన నష్టం అంచనా ప్రతిపాదనలను ప్రభుత్వం పట్టించుకోని సంగతి తెలిసిందే. నష్టపరిహారం అందించక పోవడంతో రైతులు అప్పులు చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. గతానికి భిన్నంగా ఈసారి పంటలకు ఆస్థులకు అత్యధికంగా నష్టం జరిగిన కారణంగా ఈసారి ఎలాగైనా పరిహారం అందించాలన్న డిమాండ్ అంతటా ఉధృతమవుతోంది. అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులన్ని వరదనీటిలో కొట్టుకుపోయాయని ఇప్పటికే తాము బ్యాంకు రుణాలు అందక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి పంటలు సాగుచేశామని రైతులు వాపోతున్నారు. రైతుబంధు కూడా ఆలస్యంగా పంపిణీ కావడం తమకు అవరోధ మైందంటున్నారు. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి మాత్రం భిన్నంగా నష్టం జరిగిందని, ప్రభుత్వం తమను వెంటనే ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని రైతాంగం కోరుతోంది.

**పృద్విరాజ్ గోసుకొండ**
**ఎడిటర్**

# మింగలేక... కక్కలేక

(మొదటి పేజీ తరువాయి..)లేదని, ఉన్న పదవిని త్యాగం చేయ్యాలని నాకు లేదు అని అన్నారు. ఇటీవల ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాతో మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం అనేక వార్తలు, ఊహాగానాలు వస్తున్నాయని, అమిత్ షాను కలవడం ఇప్పుడేం కొత్త కాదని అనేక మార్లు కలుస్తువస్తున్నాను అని, అందరి సమక్షంలోనే అమిత్‌షాతో భేటి అయ్యానని చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. నేను కాంగ్రెస్ పార్టీతో పాటు ఎంఎల్ఏ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రముఖ దినపత్రికతో పాటు కొన్ని మీడియా సంస్థలు, నేనంటే గిట్టని వారు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి, రాష్ట్రంలో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న నన్ను రాజకీయంగా దెబ్బతీసేందుకు అపోహలు సృష్టిస్తూ, మా కార్యకర్తలు అభిమానులను గందరగోళానికి గురిచేసే కుట్రలకు తెరలేపారు అని అన్నారు. ఈ ప్రచారంపై కార్యకర్తలు, అభిమానులు ఎలాంటి కన్ఫ్యూజన్‌కు గురికావద్దు అని తెలిపారు. మునుగోడు నియోజకవర్గానికి ఒక్క పైసా అదనంగా కేటాయించలేదని, సీఎం కేసీఆర్‌ను అనేక సంవత్సరాలుగా అడుగుతున్న గట్టుప్పల మండలాన్ని వెంటనే ప్రకటించారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేస్తాడని, ఉపఎన్నికలు వస్తయోమో అని నన్ను ఓడించడానికి నాయకులను కొనేందుకు రాత్రికి రాత్రే డబ్బు సంచులు రెడీ చేసుకున్నారు. భువనగిరి లోక్‌సభతో పాటు మునుగోడు శాసనసభ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలతో ఆయన అవినీతి కుటుంబ పాలనపై మన బహిరంగ యుద్ధ ప్రకటన చేద్దాం అని అన్నారు. లక్షమంది సమక్షంలో రాజీనామా చేసి, పార్టీ మారుతాం. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదించిన కిష్టరాయిపల్లి భూ నిర్వాసితులకు మల్లన్న సాగర్ తరహాలో నష్టపరిహారం ఇవ్వకుండా ఎనిమిదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ సొలంగంతోపాటు, అన్ని పూర్తయిన బ్రాహ్మణవెల్లంల రిజర్వాయిర్ పనులను పక్కనబెట్టిన కేసీఆర్ ఇప్పుడు హడావిడిగా చేస్తున్న తీరును ప్రజలంతా గమనించాలని కోరారు. సిరిసిల్లా, గజ్వేల్, సిద్దిపేటతో సమానంగా అన్ని విధాలుగా వెనుకబడిపోయిన మునుగోడు నియోజకవర్గాన్ని మాటల మోసాలతో వచ్చే కేసీఆర్, ఆయన టీం సభ్యులను ఎదుర్కొనేందుకు నేను సర్వదా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు కేసీఆర్ అండ్ టీం చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు.

### మా పార్టీ వేదికలు వేరైనా !

ప్రముఖ టీవి ఛానల్‌లో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అంటే అభిమానమని, తెలంగాణ ఉద్యమంలో ఎంపీ పదవిని త్యాగం చేసి తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తి అని తన సూచనలు తీసుకొని ముందడు వేస్తానని చెప్పారు. ఎప్పటికైనా కోమటిరెడ్డి అనే బ్రాండ్‌ను చెరుపుకోము. మా పార్టీ వేదికలు వేరైనా కలిసే ఉంటామని చెప్పారు. "పార్టీ వేదికలు వేరైనా" అంటూ మాట జారిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన మనస్సులోని మాటను బయటికి జారవిడిచాడు. అధికారికంగా చెప్పడానికి అభిమానుల పరంగా, పార్టీ అంతర్గత వ్యవహారాల పరంగా కొన్ని అడ్డంకులు రావడంతో మింగలేక.. కక్కలేక పార్టీ మార్పు విషయంలో వాయిదాలు వేస్తున్నారు.

### కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన కార్యకర్తలే బలం, బలహీనత

బీజేపీ పార్టీలోకి చేరేందుకు అన్ని రకాలుగా సిద్ధమైన రాజగోపాల్‌రెడ్డి సడన్‌గా యూటర్న్ తీసుకోవడానికి కారణం కార్యకర్తలు, తన అనుచరులు. మునుగోడు నియోజకవర్గంలో తరతరాలుగా కాంగ్రెస్‌పార్టీని నమ్ముకొని, కాంగ్రెస్ పార్టీని ఆరాధించే కార్యకర్తలు చాలా మంది ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికలలో ఎవ్వరు నిలబడిన తమ సర్వ శక్తినొడ్డి కష్టపడి పనిచేసే నాయకులు కార్యకర్తలు ఉన్నారు. అలాంటి నాయకులు, కార్యకర్తలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వెంట వచ్చేందుకు ససేమిరా అనడంతో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆలోచనలో పడ్డారు. ఇన్నాళ్లు పిల్లి చారలను చూసి పులి అన్నట్లు తనను చూసి కార్యకర్తలు నా వెంటే ఉన్నారు. నా కోసమే ఉన్నారు అన్నచ్ఛందంగా భ్రమలో ఉన్న కోమటిరెడ్డికి కళ్లు తెరిపించారు కార్యకర్తలు. అందుకే ప్రస్తుతం కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి బలం, బలహీనత తన కార్యకర్తలే.

### అవినీతిపరుడి నాయకత్వంలో పని చేయాల్సి అవసరం లేదు

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఎన్నో ఏండ్లుగా వివిధ హెూదాలో పని చేసి, తెలంగాణ ఉద్యమంలో ఎం.పీ పదవిని త్యాగం చేసి కోమటిరెడ్డి బ్రదర్స్‌గా కాంగ్రెస్ పార్టీని బతికించుకున్నాం. అలాంటి పార్టీలోకి మధ్యంతరంగా వచ్చిన అవినీతిపరుడి నాయకత్వంలో పని చేయాల్సిన అవసరం మాకేంటి అని పరోక్షంగా టీ.పిసిసి రేవంత్‌రెడ్డి పై విమర్శలు సంధించారు.

### మంత్రి గుంతకండ్ల, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్లపై రాజగోపాల్‌రెడ్డి ఫైర్

మునుగోడు నియోజకవర్గంలో ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యేని అధికారిక కార్యక్రమాలకు రానివ్వకుండా మంత్రి వచ్చి కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేస్తున్నారని, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల నాకంటే ఎక్కువ నియోజకవర్గంలో తిరుగుతున్నాడని, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో నియోజకవర్గం తిరగటం లేదని, భూములు, సెటిల్‌మెంట్‌ల కోసం తిరుగుతున్నాడని ఎద్దేవ చేశారు. నేను మునుగోడు నియోజకవర్గంలో తక్కువ తిరుగుతూ ఎక్కువ అసెంబ్లీలో మాట్లాడుతానని అన్నారు.

### ఈటల స్ట్రాటజీని ఫాలో అవుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

హుజూరాబాద్ ఉపఎన్నికలో ఈటల గెలుపొందిన సంగతి మనందరికి తెలిసిందే. ఈటలను మంత్రి పదవి నుంచి తొలగించి బర్తరఫ్ చేయడం, ఆ తరువాత తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరి ఉప ఎన్నికలకు సిద్ధమైనారు. ఆ సమయంలో కేసీఆర్‌పై యుద్ధం ప్రకటించిన ఈటల, కేసీఆర్ ఈటలకు మధ్య యుద్ధం అన్నట్లుగా పరిస్థితులు ఏర్పడటం అక్కడ ఈటల గెలుపొందడం జరిగింది. అదే స్ట్రాటజీని ఫాలో అవ్వాలని స్కెచ్ వేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్లాన్ తలకిందులు అయ్యేవిధంగా తయారైంది. ఈటలకు వ్యక్తిగత ఇమేజ్ ఉంది. సానుభూతి ఉంది. కాని రాజగోపాల్‌రెడ్డికి కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకునిగా, కోమటిరెడ్డి బ్రదర్ అనే చరిష్మా తప్పా మరొకటి లేదు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఉంటేనే గౌరవం. లేదంటే తన రాజకీయ జీవితానికి గండి పడినట్లే. కాదు లేదు అని బీజేపీలో చేరితే ఓటమి పాలవ్వడం తద్యం.

### ధర్మాన్ని కాపాడేందుకు, అవినీతి పాలనను అంతమొందించేందుకు, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు నేను కేసీఆర్‌పై యుద్ధం ప్రకటిస్తా

ధర్మం కోసం అంటూ బీజేపీ నినాదాలు ఎత్తుకున్న ఎత్తుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పూటకో మాట మార్చుతూ, తన మనస్సులో మాటను బయటపెట్టినట్లే పెట్టి మాటను వెనక్కు తీసుకుంటున్నాడు. అధికారం కోసం కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పని చేయడు అంటూనే రేవంత్‌రెడ్డిపై ఆధిపత్యపోరు, కాంట్రాక్టులు ఇవ్వడంలేదనే అక్కస్సుతో కేసీఆర్‌పైన, దేశంలో పెద్దపెద్ద కాంట్రాక్టులు, తన సంస్థ టెండర్లు సజావుగా జరిగేందుకు కేంద్రంలో ఉన్న బీజేపీతో సత్‌సంబంధాలను పెంపొందించుకుంటూ మునుగోడు అభివృద్ధిని తుంగలోతొక్కి, ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతన్న రాజగోపాల్ రెడ్డి.. కేసీఆర్‌పై యుద్ధం ప్రకటిస్తాను అని అనడం హాస్యాస్పదం.

### పార్టీ మారడం చారిత్రాత్మక అవసరం

కేసీఆర్ వేసిన ట్రాప్‌లో నేను పడనని, మునుగోడు ప్రజలు కోరుకుంటే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పారు. పార్టీ మారడం చారిత్రాత్మక అవసరం అని అన్నారు.

### మునుగోడు ప్రజలు కోరితే రాజీనామా చేస్తా !

మునుగోడు ప్రజలు కోరితే రాజీనామా చేస్తా అంటున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రజాఅభిప్రాయ సేకరణ పెట్టేందుకు సిద్ధమేనా!. ఏ విధంగా ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలి, ఈ విషయంపై స్పష్టత ఇవ్వాల్సి అవసరం ఎంతైనా ఉంది.

### ఈడి కేసులో విచారణను ఎదుర్కుంటున్న కాంగ్రెస్ అధినేతలు సోనియా, రాహుల్‌లపై కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పందన

సోనియా, రాహుల్ ఈడి కేసులను ఎదుర్కుంటుంటే మీరు ప్రతిపక్ష పార్టీ నేత కేంద్ర హెూమ్‌శాఖ మంత్రి అమిత్‌షాతో భేటీ ఏంటి అన్న విలేకరి ప్రశ్నకు జవాబుగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. చట్టం తనపని తాను చేసుకుపోతది అని లా మాట్లాడారు.

### టీ.కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం చర్యలేవి !

అధినేతలు ఈడీ విచారణలు ఎదుర్కుంటుంటే అందుకు ఖండించాల్సింది పోయి, పార్టీనే విమర్శించే స్థాయికి వెళ్ళిన టీ.కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై టి.కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటి ఏం చర్యలు తీసుకుంటుంది అని నెటిజన్‌లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. టీ.కాంగ్రెస్‌లో బడాబాబులకు ఓలెక్క.. ఇతరా సమాజిక వర్గాలకు మరోలెక్క అన్న చెందంగా వ్యవహారం కొనసాగుతుంది.

## తుర్క యంజాల్ మున్సిపల్ పరిధిలో అంగరంగ వైభవంగా బోనాల పండగ



**ఇబ్రహీంపట్నం, జూలై24 (సమ సమాజం):** తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ బోనాల పండుగ సందర్భంగా శ్రీశ్రీ పోచమ్మ మైసమ్మల కు అమ్మవారికి నైవేద్యం వైవిధ్యాలతో అంగరంగ వైభవంగా బోనాల సమర్పించరు కొత్త కుర్మ మంగమ్మ మాట్లాడుతూ, అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి అమ్మవారి కృప కటాక్షములు తుర్క యంజాల్ గ్రామ ప్రజలపై అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఆషాడ మాసంలో పాడి పంటలతో పసు సంపదతో నిండుకున్న కుండల ,వరి ధాన్యాలతో రేపు రాబోయే రోజుల్లో ప్రజలంతా సస్య శ్యామలంగా మైసమ్మ పోచమ్మ దీవెనలు ఉండాలని కొత్త కుర్మ మంగమ్మ ఆ మహాతల్లుల దీవెనలు ఇచ్చే విధంగా ఆమె కోరుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో కమలాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ఇబ్రహీంపట్నం, జూలై24 (సమ సమాజం):** ఇబ్రహీంపట్నం మున్సిపల్ సీతారాంపేట గ్రామానికి చెందిన టేకుల కమలాకర్ రెడ్డి ఎమ్మెన్నార్ యువసేన అధ్యక్షులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు నిత్యం ప్రజా సేవకుడై పనిచేస్తున్న యువ నాయకుడు మర్రి నిరంజన్ రెడ్డి జాడల్లో ప్రజా సేవకు అంకితం చేస్తానని మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్న ప్రజానాయకుడిగా పేరొందిన కమలాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని కమలాకర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పెద్దలకు శ్రేయోభిలాషులకు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన ఉపసర్పంచ్ సత్తమ్మ కృష్ణ



**ఇబ్రహీంపట్నం, జూలై24 (సమ సమాజం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడకు ముందుకు ఇలాగ ఉండే మన రాష్ట్ర ప్రభుత్వం మనందరికీ తెలుసు కానీ ఇప్పుడు ఎలా ఉందో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేసినట్టి అభివృద్ధిని ఓర్చుకోలేక కొంతమంది రాజకీయ నాయకులు బురద చదవాలని ప్రయత్నంతో కల్వకుంట్ల తారక రామారావు పేరిట అబద్ధాలు పోరు పుట్టుకొస్తున్న తరుణంలో వెనుకడిగే వేయమని యాచారం మండలం మేడిపల్లి నక్కర్త ఉప సర్పంచ్ వాపోయారు. కేటీఆర్ జన్మదిన వేడుక సందర్భంగా మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ తమ బిడ్డల పేరు మీద తమ తల్లితండ్రుల పేరు మీద మొక్కలు నాటి తమ పేరును తమ వాళ్లను గుర్తు చేసుకుంటూ యధావిధిగా నీళ్లు పోస్తూ గుర్తుంచుకోవాలని కోరారు. ఆదివారం మనం మొక్కం నాటితేనే రేపటి మన పిల్లల భవిష్యత్తుకు మనం బ్రతకడానికి అవకాశం ఇస్తున్నామని, చెట్టు పెడితే ఆక్సిజన్ ఇస్తుందని, తర్వాత నీడనిస్తుందని వర్షాన్నిస్తుందని చనిపోయేటప్పుడు కాటికి కూడా తనే ఆధారపడుతుందని తెలియజేశారు అలాంటి చెట్టును మనం ఎన్నడూ విడదీయరాని సంబంధం చెట్టుకు మనకు ఉంటుందని కొనియాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ జన్మదిన సందర్భంగా చెట్టును నాటడంలో ఎంత అర్థం ఉందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తెలియజేశారు.

# స్థానికేతర్లకు అడ్డగా మారిన మునుగోడు నియోజకవర్గం

### మునుగోడు నియోజకవర్గ బచావో కన్వీనర్ వేంరెడ్డి సురేందర్ రెడ్డి

**మునుగోడు, జూలై 24 (సమ సమాజం):** మునుగోడు నియోజకవర్గంలో స్థానిక నాయకులు ఉన్నప్పటికీ ఎన్నికలు వచ్చాయంటే మునుగోడు పై స్థానికేతర్లు కన్ను పడుతుందని మునుగోడు నియోజకవర్గ బచావో కన్వీనర్ వేంరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఏళ్ల తరబడి నుండి నియోజకవర్గంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నప్పటికీ స్థానికేతర్లు గెలిచి పాలించుకొని పోతున్నారు తప్ప నియోజవర్గంలోని సమస్యలపై అవగాహన లేకపోవడమే కారణమని అన్నారు నియోజవర్గంలోని నక్కల గండి ప్రాజెక్టు పనులు పూర్తి కాకపోవడంతో పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు స్థానికంగా ఉన్న నాయకులకు అవకాశం ఇస్తే నియోజవర్గంలోని సమస్యలపై పూర్తిస్థాయి అవగాహనతో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు రాబోయే ఎన్నికలలో అన్ని పార్టీల అభ్యర్థులను స్థానిక నాయకులకే కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ



కార్యక్రమంలో మాజీ వైఎస్ ఎంపిపి కర్నాటి లింగయ్య , పందుల మల్లేష్ , ఉప్పర బోయిన నరసింహ , గుర్రాల ఎల్లయ్య, ఓయూ జెసి నాయకులు మాలిగా లింగస్వామి , వంగూరి రామచంద్రం , విజాక్ , బేరి కృష్ణయ్య , గోసుకొండ రవి తదితరులున్నారుగుర్రాల సురేష్ మాజీ మార్కెట్ డైరెక్టర్ జనార్ధన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా భవన్‌లో ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..) జగదీష్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపారాలు,కాంట్రాక్ట్ లు ఆయన వ్యాపకం అని అందుకే నియోజకవర్గనికి రాలేక పోతున్నారని ఆయన చెప్పారు. కల్యాణలక్ష్మీ/షాధిముబారక్ చెక్ లను కుడా పంపిణీ చేసే సమయం ఆయనకు లేదన్నారు.అందుకే మంత్రిగా స్వయంగా తాను రంగంలోకి దిగి పంపిణీ చేసినట్లు ఆయన గుర్తుచేశారు. అబద్దాలు ఆడడంలో ఆయన దిట్ట అని నోరు పెద్దది చేసుకొని మాట్లాడుతున్న మాటలే ఇందుకు నిదర్శనమన్నారు.కాంగ్రెస్ పార్టీని మోసకారి పార్టీగా ప్రజలు గుర్తించారని అందుకే ప్రజలు గులాబీగూటికి బారులు తిరుతున్నారన్నారు.హైదరాబాద్ కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నేతల మాదిరిగా ఫ్లోరోసిస్ పెరిగిందన్నారు.ఫ్లోరోసిస్ పెంచిన పాపం కాంగ్రెస్ పార్టీదే నన్నారు.ఉద్యమ కాలంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ అంశాన్ని పలుమార్లు ప్రస్తావించిన అంశాన్ని ఆయన గుర్తుచేశారు. అంతకు ముందు ఆయన టి ఆర్ యస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర ఐటి మరియు పురపాలక శాఖామంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.కేక్ కట్ చేయడంతో పాటు 50,000 రూపాయల విలువ చేసే రిమోట్ వీల్ చైర్ ను మునుగోడు నియోజకవర్గ పరిధిలోని నాంపల్లి మండలం గట్ల మల్లెపల్లి గ్రామానికి చెందిన మల్గిరెడ్డి అచ్యుత్ రెడ్డి కి అందజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో చండూరు జడ్ పి టి సి కర్నాటి వెంకటేశం,నాంపల్లి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాటల గోపాల్‌రెడ్డి.. చాలు నీ ఆటలు

### మునుగోడు నియోజక వర్గంలో స్థానికులకే మా ఓట్లు



**మునుగోడు, జూలై 24 (సమ సమాజం):** జనరల్ బాడీ మీటింగ్‌లలో స్వంత పార్టీ ప్రజాప్రతినిధులను కూడా గుర్తుపట్టలేని కండ్లున్న కబోది కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అని బిఎస్‌పీ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ మాల్గ యాదయ్య విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కుంటుబడిందని, ఆడబోతే పాతగజ్జలన్నట్టు ప్రభుత్వం పై నెపం నెట్టేస్తూ, ప్రజలను, నియోజకవర్గాభివృద్ధిని గాలికి వదిలేసి దేశ వ్యాప్తంగా కాంట్రాక్టులు చేస్తూ ధనార్జనే ధ్యేయంగా బతుకుతున్నారని దుయ్యబట్టారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు స్థానికులకే మన ఓట్లు అనే నినాదంతో ఓటును వినియోగించుకోవాలని కోరారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న జక్కిడి ప్రభాకర్ రెడ్డి



**ఎల్బీనగర్, జూలై 24 (సమ సమాజం):** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లో జరిగిన బోనాల వేడుకలలో, ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, టి పి సి సి కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... అమ్మవారి దయ వల్ల ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రాజెక్టులకు జలకళ వచ్చినప్పటికీ, ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అమ్మవార్లను వేడుకున్నట్లు జక్కిడి ప్రభాకర్ రెడ్డి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు జక్కిడి ప్రభాకర్ రెడ్డికి సాదరంగా స్వాగతం పలికి, పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in